# సోషలిజం కోసం

## ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం

ఆర్. అరుణ్‌కుమార్



ప్రజాశక్తి బుక్‌హౌస్

# సోషలిజం కోసం

## ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం

ఆర్. అరుణ్ కుమార్

# సోషలిజం కోసం

## ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం

ఆర్. అరుణ్ కుమార్

తెలుగు

ఫాతిమా

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ - 20, ఫోన్ : 040 - 27660013*

Telugu Version of
'TRYST WITH SOCIALISM'
A peek into the History of
International Communist Movement
by R. ARUN KUMAR

94064

ప్రచురణ సంఖ్య : 1306

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2013

వెల : ₹ 80/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్ -20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,
హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


**మున్నుడి** ........ **7**

**ముందుమాట** ........ **9**

**1. పూర్వ రంగం** ........ **11**

**2. విజ్ఞాన యుగం** ........ **15**

1. ఊహావాద సోషలిస్టులు ........ 15
2. కమ్యూనిస్టు లీగ్-ప్రణాళిక ........ 23
3. మొదటి ఇంటర్నేషనల్ ........ 25

**3. అగ్ని పరీక్ష** ........ **27**

1. పారిస్ కమ్యూన్ ........ 28
2. హేగ్ మహాసభ-ప్రథమ ఇంటర్నేషనల్ ముగింపు ........ 31
3. జర్మనీలో శ్రామికవర్గ ఉద్యమం ........ 33
4. రెండవ ఇంటర్నేషనల్ స్థాపన ........ 34
5. రష్యాలో సోషలిస్టు భావాలు ........ 35
6. 1905 విప్లవం ........ 37
7. ప్రథమ ప్రపంచ యుద్ధం- రెండవ ఇంటర్నేషనల్ పతనం ........ 39

**4. రుజువైన సిద్ధాంతం** ........ **41**

1. మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవం ........ 41
2. జర్మన్ విప్లవం ........ 49

3. హంగరీ విప్లవం–1918 ........................................ 53
4. పాశ్చాత్యంలో విప్లవాల వైఫల్యానికి కొన్ని కారణాలు.................... 57
**5. సాహస యాత్ర:సంక్షోభ సంవత్సరాల అధిగమనం ........................ 59**
1. మూడవ ఇంటర్నేషనల్ లేదా కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్థాపన ........ 60
2. రెండవ ప్రపంచ యుద్ధం–ఫాసిస్టు వ్యతిరేక పోరాటం .................... 70
3. ఫాసిజంపై పోరాటంలో కమ్యూనిస్టుల వీరోచిత పాత్ర...................... 77
**6. ఎగసిపడిన విప్లవ తరంగం............................................ 83**
1. చైనా విప్లవం................................................... 83
2. కొరియన్ విప్లవం ................................................ 92
3. వియత్నాం విప్లవం ................................................ 97
4. ఇండోనేషియన్ కమ్యూనిస్టుల వీరగాథ.................................. 100
5. క్యూబా విప్లవం .................................................. 106
6. పోర్చుగల్‌లో ఏప్రియల్ విప్లవం ...................................... 112
7. దక్షిణాఫ్రికా–కొనసాగుతున్న విప్లవ క్రమం................................ 116
**7. భూకంపం ........................................................ 123**
1. 20వ శతాబ్ది ద్వితీయార్ధంలో కమ్యూనిస్టు ఉద్యమం: ఒడుదుడుకుల్లో సోషలిజం.............................................................. 124
2. కల్లోల సంవత్సరం–1968............................................. 131
3. నయా ఉదారవాద ప్రాబల్యం........................................... 134
**8. ఈ జ్వాలను ఆరనీయరాదు............................................. 137**
1. లాటిన్ అమెరికా–ఆశారేఖ ........................................... 137
2. వర్తమాన ప్రపంచం–కమ్యూనిస్టుల పాత్ర ................................. 148
**9. రాబోయేది ఎవరి కాలం : ఒక అంచనా ................................. 156**
**ఆధార గ్రంథాలు : .................................................. 159**

# మున్నుడి

సంపూర్ణ స్వేచ్ఛా, విమోచనలు వాస్తవ రూపం ధరించకుండా నిబంధించి, నిరోధించే సమస్త శృంఖలాలను దూరంగా విసరికొట్టి హద్దులులేని సమున్నత స్థితిని వాంఛించే మానవ హృదయం యొక్క తిరుగులేని తృష్ణకు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర శాశ్వత నివాళి అవుతుంది. ప్రాపంచిక దృక్పథంగా మార్క్సిజం స్వయంగా ఒక సృజనాత్మక శాస్త్రం, కారల్ మార్క్స్ పదేపదే నొక్కిచెప్పినట్లుగా మానవజాతి కృషియొక్క సంచితానుభవ ఫలితమిది. శాస్త్రీయ సోషలిజం యొక్క పరిణామమూ, దాని దాస్య విమోచన ఆదర్శాలూ, యీనాటికీ, ఒక మనిషిని మరో మనిషి, ఒక జాతిని మరో జాతి యింకెంత మాత్రం దోచుకునేందుకు వీలులేని విధంగా సామాజిక క్రమాన్ని మార్చే పోరాటాన్ని ముందుకు తీసుకు పోయేలా మానవ హృదయాన్ని ఉత్తేజపరుస్తూనే వున్నాయి. విస్తృతార్థంలో చూసినట్లయితే, యీ చరిత్రను అర్థం చేసుకొనటం, దాని అనుభవాల నుంచి నేర్చుకొనటం, దాని గుణపాఠాలను అవగాహన చేసుకోవటం స్వేచ్ఛా, సమత్వాల కోసం సాగే నిరంతర మానవ కృషిలో భాగం అవుతుంది.

మానవాళి భవిష్యత్ పోరాటాలకు చరిత్ర తరచుగా లిఖిత సాధనంగానూ, స్ఫూర్తిప్రదాతగానూ నిలచి వుంటుంది. ఏదియేమైనప్పటికీ, దాస్య విమోచన ఆదర్శాల సాధన కోసమూ, నిరంతర కొనసాగింపుకూ క్లుప్తంగానైనా యీ చరిత్రను అందించవలసిన అవసరం తలయెత్తుతున్నది. ఈ అవసరాన్ని తీర్చే ప్రయత్నమే ఆర్. అరుణ్ కుమార్ వెలువరించిన యీ లఘు గ్రంథం.

ప్రప్రథమ సోషలిస్టు రాజ్యస్థాపన ద్వారా మానవాళికి దాస్యవిముక్తి కల్గగా, వలసలు స్వతంత్రం పొందటం ద్వారా కోట్లాదిమందికి స్వేచ్ఛ లభించింది – రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లరునూ, ఫాసిజాన్నీ సోవియట్ రెడార్మీ మట్టి కరిపించిన క్రమంలోనే

యిది సాధ్యపడింది– తదనంతర కాలంలో చైనా, వియత్నాం, క్యూబా తదితర దేశాలలో చోటుచేసుకున్న సోషలిస్టు విప్లవాల కారణంగా దాదాపు సగం ప్రపంచం సామ్రాజ్యవాద విషకౌగిలి నుండి బయట పడింది. వీటన్నిటికీ సోషలిజమే కారణం. కాగా, ఆ సోషలిజం యొక్క ప్రత్యర్థులు 20వ శతాబ్దినాటి రూపంలోనే యీనాడు లేరు. ఇలాంటి తరుణంలో, మానవ నాగరికతకు రూపురేఖలు దిద్దుతున్న నేటి నవతరానికి యీనాడీ పుస్తకం అవశ్య పఠనీయంగా మారింది.

ఇరవై ఒకటవ శతాబ్దిలో ఆశలు మోసులెత్తగలవని యీ వృత్తాంతం విశదపరుస్తున్నది. పెట్టుబడిదారీ విధానం యొక్క అత్యంత దారుణమైన సంక్షోభానికి వ్యతిరేకంగానూ, సామ్రాజ్యవాదుల దురాక్రమణలకు, దాడులకు వ్యతిరేకంగానూ, అసంఖ్యాక శ్రామిక జనావళిపై పెరుగుతున్న దుర్భర భారాలకు వ్యతిరేకంగానూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు పెల్లుబుకుతున్నాయి. పెట్టుబడిదారీ విధానం అటు సంక్షోభరహితంగా, యిటు దోపిడీరహితంగా వుండజాలదన్న సత్యాన్ని ప్రత్యేకించి, లాటిన్ అమెరికాకు చెందిన పురోగమన రాజకీయ, ప్రగతిశీల, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు మరోసారి యావత్ ప్రపంచానికీ కుండబద్దలు కొట్టినట్లుగా చాటిచెపుతున్నాయి. ఏదియేమైనప్పటికీ అత్యంత దారుణమైన సంక్షోభ పరిస్థితులలో సైతం పెట్టుబడిదారీ విధానం దానంతటదే కుప్పకూలదు. నిజానికది, మార్క్స్ చెప్పినట్లుగా వర్గదోపిడీని, అణచివేతనూ తీవ్రతరం చేయటం ద్వారా ప్రతి సంక్షోభం నుండి మరింత బలంగా ఆవిర్భవిస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయ వలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ బాధ్యత శ్రామికవర్గ పార్టీ నేతృత్వంలోని శ్రామికవర్గ భుజస్కంధాలపై వున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థను కుప్పకూల్చేటందుకై, పెట్టుబడిదారీ సంక్షోభంలోని ప్రతి కదలికను విప్లవ పరిస్థితిగా మార్పు చేయాలి. ఈ సామర్థ్యంతోనే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని శ్రామిక వర్గం – యథార్థమైన, సంపూర్ణమైన మానవ స్వేచ్ఛను సాధించే కర్తవ్య పరిపూర్తికి గాను లెనినిస్టు భావజాలాన్ని బలోపేతం చేయవలసి వుంది.

ఈ గ్రంథం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఆటుపోట్లకు సంబంధించిన మన అవగాహనను ప్రగాఢం చేయటానికి తప్పనిసరిగా వుపయోగ పడగలదు. తిరిగి యీ అవగాహన, సమకాలీన భావజాలాన్ని బలోపేతం చేస్తుంది.

**- సీతారాం ఏచూరి**

**14.3.2013**

# ముందుమాట

**అ**ంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రకు సంబంధించిన యీ పుస్తకం కమ్యూనిస్టు ఉద్యమాన్ని అవగాహన చేసుకునేందుకై చేసిన ఒక చిన్న ప్రయత్నం. దీనిద్వారా పాఠకుడు కమ్యూనిస్టు ఉద్యమం గురించి సంక్షిప్తంగా తెలుసుకుంటాడు. అనేక అంశాలను ప్రస్తావించేందుకు ప్రయత్నం జరిగినప్పటికీ అనివార్యంగానో, ఏమరుపాటుగానో కొన్నిటిని వదలక తప్పలేదు. మన ప్రాంతంలోనూ, మన దేశ పరిసరాల్లోనూ కమ్యూనిస్టు పార్టీల చరిత్రను యిందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రత్యేకించి 20వ శతాబ్ది ప్రథమార్థంలో కొన్ని ఉమ్మడి అంశాలు వున్నప్పటికీ, ద్వితీయార్థంలో అనేక అంశాలు ఆసక్తికరమైన విభిన్నత్వాన్ని కలిగి వున్నాయి, ఆ అంశాలకు చోటిచ్చిన విభిన్న పరిస్థితులే యిందుకు కారణం. దీనిని అర్థం చేసుకోవాలంటే మరింత లోతైన అధ్యయనం అవసరం.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రకు సంబంధించిన అనేక గ్రంథాలు 1960కి ముందున్న చరిత్రను చెప్తున్నాయి, కనుక, 1960 తర్వాత కాలానికి ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం జరిగింది. సోవియట్ యూనియన్ కనుమరుగు కావటంతో కమ్యూనిస్టు సాహిత్య ప్రచురణ కూడా తగ్గుముఖం పట్టింది. ఈ కాలంలో పుట్టుకు వచ్చిన సాహిత్యంలో అత్యధికం సిగ్గెరుగని కమ్యూనిస్టు వ్యతిరేకతతో కూడినదే. సహజంగానే యిది చరిత్ర రచనలో ప్రతిబింబిస్తుంది. కాగా, ప్రస్తుత పుస్తకం కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కొనే ప్రయత్నంలో భాగంగా వెలువడింది.

పెట్టుబడిదారీ విధానానికి వున్న ప్రత్యామ్నాయాల గురించిన చర్చను ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభం మరోసారి మన ముందుకు తీసుకు వచ్చింది. మార్క్స్ రచనలను ఎల్లెడెలా చదువుతున్నారు. దాస్ కేపిటల్‌కు మంచి డిమాండు వున్నది. రష్యన్ చరిత్రలో అత్యంత ప్రధానమైన చారిత్రక వ్యక్తిగా స్టాలిన్‌కు రష్యన్లు ఓటు వేశారు. 1990లలో పార్టీని వీడిన అనేకమంది కమ్యూనిస్టులు యిప్పుడు సోషలిజం, కమ్యూనిజంల గురించి మరలా మాట్లాడుతున్నారు. తనదైన సోషలిస్టు పంథాను ప్రతిపాదిస్తున్న హ్యూగో ఛావెజ్

తన పంథాను బొలివరియన్ సోషలిజం అని పిలుస్తున్నాడు. కార్కాస్‌లో జరిగిన ప్రపంచ యువజన విద్యార్థి ఉత్సవానికి ఫైడెల్ కాస్ట్రో పంపిన సందేశాలలో ఒకదానిని యిక్కడ గుర్తు చేసుకోవడం ఆసక్తికరంగా వుంటుంది. ఏ పేరు పెట్టినప్పటికీ, సంపద పునఃపంపిణీ పేదలకు లాభకరంగా వుంటూ, వారికి సాధికారికతను కల్పిస్తున్నంత కాలం ఆ విధానాలను బలపరుస్తానని ఆయన ఉద్ఘాటించారు. వర్తమాన ప్రపంచం మనముందు అనేక అవకాశాలను వుంచింది. వైభవోజ్వలమైన మన గతాన్ని గుర్తు చేసుకునేందుకూ, సమత్వంతో కూడిన భవితవ్యం కోసం సాగే పోరాటానికి సన్నద్ధం కావటానికీ యీ పుస్తకం ఒక చిన్న ప్రయత్నం మాత్రమే.

బి.వి.రాఘవులుగారి బలవంతమే లేకుంటే యీ పుస్తకం రాయగలిగే వాడిని కాదు. నా ఉన్నత విద్యకూ, స్వల్పంగానే అయినప్పటికీ పోరాటాల్లో నా భాగస్వామ్యానికీ, పార్టీలో నాకు లభించిన శిక్షణకూ ఆయనకు నేనెంతో రుణపడి వున్నాను. ఇహపోతే మరో వ్యక్తి సీతారాం ఏచూరి, ఆయనే లేకుంటే యీ పుస్తకాన్ని గురించి కనీసం ఆలోచించే ఆస్కారం కూడా వుండదు. ప్రత్యేకంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం గురించీ, మొత్తంమీద చరిత్ర, అర్థశాస్త్రం, సంస్కృతి ఒకటనేమిటి అనేకమైన వాటి గురించి ఆయన ఎన్నో విషయాలు బోధించారు. ఈ యిరువురుకు జీవితాంతం రుణపడి వుంటాను.

ఇకపోతే నా కుటుంబం సంగతి, నిజానికి యీ విషయంలో పార్టీనే ముందుగా చెప్పాల్సి వుంటుంది. నా చుట్టుపక్కల అన్ని వైపులా కమ్యూనిస్టులు వుండటం నాకెంతో సహాయకారిగా వున్నది. ఎనిమిదేళ్ళ నా కుమారుడు సైతం శ్రమశక్తి గురించీ, పెట్టుబడి గురించీ మాట్లాడుతాడు.

గుడిపూడి విజయరావే లేకుంటే యీ పుస్తకం వెలుగులోకి వచ్చేది కాదు. దీనిని పూర్తి చేయవలసిందిగా ఆయన నన్ను ప్రోత్సహించాడు, రాతప్రతిని ముందుంచుకుని నిర్వ్యాపారంగా వున్నపుడు ఉత్సాహాన్నిచ్చాడు. ప్రజాశక్తి బుక్‌హౌస్ విషయానికి వస్తే, ఉత్సాహియైన తన పాఠకుడిని రచయితగా తయారు చేసిన ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

నాకు రిక్షా తొక్కడమే కాకుండా విలువైన జీవిత పాఠాలు కూడా నేర్పిన మరొకరున్నారు. ఆఖరి శ్వాసవరకు అతను ఎర్రచొక్కా తొడగటం మానలేదు, చూపు మందగించినప్పటికీ రిక్షా తొక్కటం మానుకోలేదు. చివరి వరకు ఆయన కమ్యూనిస్టుగానే వున్నాడు. దాసుగారూ, యీ పుస్తకం మీ కోసం!

**- రచయిత**

# 1

# పూర్వరంగం

"మానవుడు స్వేచ్ఛగా జన్మించాడు, కాని ప్రతిచోటా శృంఖలాబద్ధుడై వున్నాడు..."

**– రూసో, ది సోషల్ కాంట్రాక్ట్.**

**అ**తి పురాతన కాలం నుంచీ మానవుల స్థితిగతులు అత్యంత ప్రధానాంశంగానే కొనసాగుతున్నాయి. వారు ఎక్కడనుండి వచ్చారు, ప్రకృతిలో వారి పాత్ర, దానితో వారికున్న సంబంధం ఏమిటి, ఒండొరులకు మధ్యగల సంబంధ బాంధవ్యాలు ఏమిటి, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడం ఎలాగు అన్నవి ప్రశ్నలు– ఇవి కేవలం తత్వశాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు మాత్రమే కాదు. వాస్తవానికి యీ ప్రశ్నలు వారి ప్రవర్తనా మార్గాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వివిధ సామాజిక సంబంధాలను అవగాహన చేసుకోవటానికీ, యీ సంబంధాలను ఉత్తమంగా మార్చడానికీ పడే తపన యావత్ చరిత్ర గమనాన్ని తీర్చిదిద్దుతుంది. బానిస శృంఖలాలను బద్దలు కొట్టేందుకు సాగే పోరాటం రెండు విధాలుగా, అంటే, అటు సైద్ధాంతిక పోరాటంగానూ, ఇటు 'భౌతిక' పోరాటంగానూ వుండాలి. ప్రజారాశుల్లోని వివిధ తరగతులనూ, వర్గాలనూ కలుపుకు వచ్చేదిగా వుండాలి. సైద్ధాంతికంగా వుండాలనటానికి కారణమేమంటే, ముందుగా వారు పాలకునికీ, పాలితునికీ మధ్య గల సంబంధాలను అర్థం చేసుకోవాలి, యివి సులభంగా అవగాహన కావాలి, ఈ సంబంధాలను మార్చే సమరంలోకి ప్రజలు అడుగుపెట్టేలా ప్రోత్సహించాలి. "ఇప్పటి వరకు నడచిన చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్రే" అన్న వాక్యంతో కమ్యూనిస్టు ప్రణాళికకు శ్రీకారం చుట్టడంలో మార్క్స్ ఉద్దేశించినదిదే.

ఎలాంటి బానిసతత్వమూ, పరాయీకరణా లేకుండా తమదైన స్వేచ్ఛా సంకల్ప బలంతో కార్యాచరణకు దిగినపుడు మాత్రమే మానవులు విముక్తిని పొందుతారు. "ఒక వ్యక్తి తానే తన యజమాని కానంతవరకు తనను తాను స్వతంత్రుడిగా భావించలేడు, అదేవిధంగా తన ఉనికికి తానే కారణమని భావించినప్పుడు మాత్రమే, అతనే అతని స్వీయ యజమానిగా వుంటాడు". స్వాతంత్ర్యం కోసం సాగే పోరాటాలు స్థల కాలాదుల్లో ఒకే రకంగా వుండవు. మానవులు తమతమ కాలాల యొక్క జనితాలుగా వుంటారు కనుక అవి వేర్వేరుగా వుంటాయి; "మానవులు పరిసరాలను సృజించినట్లుగానే పరిసరాలు మానవుని సృజిస్తాయి". వ్యాపార వాణిజ్యాలు, వస్తు తయారీ పెరుగుదలా యీ పోరాటాలకు మొత్తంగా సరికొత్త కోణాలను సమకూరుస్తాయి.

పారిశ్రామిక విప్లవం ఉత్పత్తి క్రమాన్ని పురోగమింప చేయటంతోపాటు యావత్తు మానవ చరిత్రపై ప్రగాఢమైన ప్రభావాన్ని చూపింది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం 16వ శతాబ్దికి ముందే ఉనికిలోకి వచ్చింది. దీని చరిత్రలో తొలి అడుగు వస్తు తయారీ దశ. ఇది దాదాపు రెండువందల యేళ్ళపాటు కొనసాగింది. ఈ తరుణంలో అభివృద్ధి రేటు చాలాచాలా తక్కువ. యంత్రోత్పత్తి యొక్క సుదీర్ఘమైన శైశవదశ పారిశ్రామిక విప్లవాన్ని గ్రేట్ బ్రిటన్‌లో 1760లలోనూ, ఫ్రాన్స్‌లో 18వ శతాబ్ది చివరిలోనూ, అమెరికాలో 1810 తరువాతా ఆవిర్భవింప చేసింది. ఈ పారిశ్రామిక విప్లవం ఉత్పత్తి పరిజ్ఞానంలో అన్ని విప్లవాలనూ మించిపోయింది. మానవ శ్రమశక్తి స్థానంలో వచ్చిచేరిన యాంత్రిక శ్రమశక్తి పెట్టుబడిదారీ వుత్పత్తి యొక్క ఫ్యాక్టరీ వ్యవస్థకు జన్మనిచ్చింది. ఇది పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పాదక శక్తుల సత్వరాభివృద్ధికి పునాదిని వేసింది. ఈ పరిణామం బ్రహ్మాండమైన యాంత్రిక పరిశ్రమ ఆవిర్భావానికీ, శ్రామికులకు సంబంధించి బ్రహ్మాండమైన సామాజిక విభజనకూ, సరికొత్త పట్టణాల, పారిశ్రామిక కేంద్రాల పుట్టుకకూ దారితీసింది.

పారిశ్రామిక విప్లవం యొక్క ప్రధానమైన సామాజిక ఫలితం యేమంటే, ప్రధానంగా బూర్జువాలు, కార్మికులు అనే రెండు ప్రత్యర్థి వర్గాలతో కూడిన సామాజిక–ఆర్థిక వ్యవస్థగా పెట్టుబడిదారీ విధానం స్థాపన కావటం; మొత్తం మానవ చరిత్రలోనే 'పోగొట్టు కొనటానికి యేమీలేని' మొట్టమొదటి సామాజిక వర్గమైన కార్మికవర్గ జననం ప్రపంచ చరిత్రలోనే విప్లవాత్మక సంఘటన. ఈ ఘటనలతో ఆ కాలానికి చెందిన పలువురు మహా మేధావులు కలవరపడ్డారు. వారిలో ఒక భాగం యీ మార్పులను గ్రహించలేదు, నెమ్మదిగానే అయినప్పటికీ మార్పుచెందక తప్పని శకంపట్ల భ్రమలతో వున్నారు. నూతన సమాజంపట్ల అయిష్టతను కలిగి వున్నారు, యిది సాహిత్యంలో ప్రతిబింబించింది.

భూములను కోల్పోయిన పలువురు రైతులు పారిశ్రామిక కార్మికులుగా మారిపోయారు. చిన్నతరహా వస్తూత్పత్తిదారులు బడా పారిశ్రామిక వేత్తలకు కబళంగా మారారు. తమ జీవనోపాధిని కోల్పోయినందుకు వారు యంత్రాలను నిందించారు. తమ కోపతాపాలను యంత్రాలపై చూపెట్టారు. దీనినే 'లుడైట్' ఆందోళన అని పిలిచారు. 1760, 1770లలో ఇంగ్లీషు శ్రామికులు తమ ఆగ్రహాన్ని యంత్రాలపైనా, ఫ్యాక్టరీలపైనా ప్రదర్శించారు. ఈ లుడైట్ ఆందోళన ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలలో కూడా వ్యాపించి, అప్పటిలో ప్రజానీకాన్ని తనవైపుకు తిప్పుకున్నది. తమ దురవస్థకు కారణం యంత్రంకాక దాని స్వంతదారులేనన్న విషయాన్ని వారు గ్రహించలేక పోయారు.

ఈ దశలోనే 1789 నాటి మహత్తర ఫ్రెంచి విప్లవం చోటుచేసుకున్నది. ఇది ఆనాటి ఫ్యూడల్ ప్రభువులకూ, నిరంకుశ ప్రభుత్వాలకూ వ్యతిరేకమైన బూర్జువా విప్లవం. అప్పుడప్పుడే ఆవిర్భవిస్తున్న తమ పరిశ్రమలను నడిపేటందుకు అసంఖ్యాక శ్రామికులు మాత్రమే కాకుండా, పెరుగుతున్న తమ ఆర్థిక శక్తికి వెన్నుదన్నుగా రాజకీయాధికారం కూడా వుండాలని బూర్జువాలు ఆశించారు. పెట్టుబడిదారీ సంబంధాల అభివృద్ధికి యీ ఫ్యూడల్ ప్రభుత్వాలను అడ్డంకిగా బూర్జువాలు భావించారు. ఫ్యూడల్ విధానం నుండి పెట్టుబడిదారీ విధానానికి జరిగిన బదలాయింపనేది, తీవ్రమైన వర్గ యుద్ధాల, అసంఖ్యాక బూర్జువా విప్లవాల ఫలితమనే చెప్పాలి. ఈ విప్లవాలలో విశాల ప్రజారాశులు, అంటే రైతులు, పట్టణ పేదలు, శ్రామిక జనులు పాల్గొన్నారు. పురోగామి ఉత్పాదక శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మూడవ ఎస్టేట్ (ఉత్పత్తి, వాణిజ్య రంగాలకు చెందిన వర్గాలు) యీ పోరాటంలో స్పష్టమైన విజేతగా నిలచి ప్రధానమైన రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను దక్కించుకున్నది. బూర్జువా వర్గం సమాజాభివృద్ధికి కేంద్రంగా నిలచింది. కులీనులకు, చర్చికీ చెందిన భూములను స్వాధీనం చేసుకొనటం ద్వారా తమ సంపదను త్వరితగతిని పెంచుకునేందుకై బూర్జువాలు రాజ్యాధికారాన్ని ఉపయోగ పెట్టుకున్నారు.

జయప్రదంగా అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరం బూర్జువాలు, విప్లవ పోరాటంలో తన సరసన నిలచిన యితర వర్గాలను, ప్రత్యేకించి కార్మిక వర్గాన్నీ పక్కకు నెట్టివేశారు. 1791లో అధికారాన్ని చేపట్టిన వెనువెంటనే సమ్మెలను నిషేధిస్తూ ఛాప్లియర్ శాసనాన్ని తీసుకు వచ్చారు. కాని, ఫ్రాన్స్‌లో శ్రామికవర్గ పోరాటాలను యిది నిరోధించలేక పోయింది. తమ హక్కుల రక్షణ కోసం పారిస్‌కు చెందిన కష్టజీవులు 1795లో బ్రహ్మాండమైన రెండు తిరుగుబాట్లను లేవదీశారు. ఈ రెండు తిరుగుబాట్లూ అణచివేతకు గురయ్యాయి. అయితే యివి దేశంలోని ప్రగతిశీలురందరిపైనా ప్రగాఢమైన ప్రభావాన్ని

చూపాయి. మనం గమనించినట్లుగా యీ కాలంలో లుడైట్ చర్యల స్ధానాన్ని నెమ్మది నెమ్మదిగా సమ్మెలు పూరించాయి. యజమానికి వ్యతిరేకంగా గురిపెట్టిన యీ సమ్మెలు అంతకంతకూ వర్గ పోరాటాలలో సర్వసాధారణమైన, సమర్ధవంతమైన ఆయుధాలుగా మారాయి. ఇదిలా వున్నప్పటికీ పోరాట లక్ష్యాలకు సంబంధించిన స్పష్టమైన భావనగానీ, ఆ పోరాటాన్ని నడిపించగల సంఘ నిర్మాణంగానీ శ్రామికులకు లేదు. పనిదినం తగ్గింపు, వేతనాల పెంపుదల, పనికి, జీవనానికి సంబంధించిన పరిస్ధితుల మెరుగుదలవంటి ఆర్ధిక డిమాండ్లను మాత్రమే వారు ముందుకు తీసుకు వచ్చేవారు. దోపిడీ అనేది వారి దృష్టికి ఎక్కినప్పటికీ దానిని వారు అవగాహన చేసుకోలేదు. సమాజంలో తమకున్న స్ధానంలో సమూల మార్పుల కోసమూ, పెట్టుబడిదారుల అణచివేతల నుండీ, దోపిడీ నుండీ విముక్తి కోసమూ రాజకీయ పోరాటాన్ని సాగించవలసిన అవసరాన్ని వారు గమనంలోకి తీసుకోలేదు. పైగా శ్రామికుల కార్యకలాపాలు నిర్దిష్ట ఫ్యాక్టరీలకు లేదా నిర్దిష్ట ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయి. మొత్తం పరిశ్రమలో సామూహిక చర్యకు పూనుకునే చైతన్యం యింకా శ్రామిక వర్గంలో అభివృద్ధి చెందలేదు, అలాంటపుడు 'దేశవ్యాప్త' చర్యల గురించి చెప్పేదేముంటుంది?

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Socialism+Kosam

* * *